ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 132 | పేజీలు: 6 | వెల: రూ.3/- | శుక్రవారం 21 ఆగస్టు 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



## జూరాలకు కొనసాగుతున్న వరద

**గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు 20(ప్రభాత ఉదయం)**

కర్ణాటక జలాశయాల నుంచి జూరాల ప్రాజెక్టు జలాశయంలోకి గురువారం సాయంత్రానికి 75 వేల క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. దీంతో డ్యాం అధికారులు 10 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. స్పిల్‌వే ద్వారా 41,320 క్యూసెక్కులు బయటకు వెళ్తుండగా, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 42,667 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. మొత్తంగా 88,684 క్యూసెక్కుల వరద దిగువకు విడుదల చేశారు.కాగా, జూరాల డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 318.518 మీటర్లు ఉండగా.. ప్రస్తుతం నీటిమట్టం 318.26 మీటర్ల వద్ద ఉన్నది. మొత్తం నీటినిల్వ సామర్థ్యం 9.657 టీఎంసీలకుగాను ప్రస్తుతం 9.132 టీఎంసీలు నిల్వ ఉన్నాయి.


### అమిత్ షా అధ్యక్షతన
## సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం
### భారత్ నిర్మాణంలో దక్షిణాది కీలక శక్తిగా ఎదగాలి
### హజరైన ఏపీ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి సీఎంలు




**మహాబలిపురం ఆగస్టు 20 (ప్రభాత ఉదయం)**

హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం మహాబలిపురంలో జరిగింది. ఈ సమావేశంకు ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి సీఎంలు హాజరయ్యారు. సమావేశంలో ఏపీ సహా దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధి గురించి సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. రాష్ట్రాల మధ్య విశ్వాసం, పరస్పర సహకారంతో సమస్యల పరిష్కారం జరగాలని సీఎం సూచించారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఉమ్మడి లాజిస్టిక్స్ నెట్‌వర్క్, డ్రై పోర్టులు ఏర్పాటు చేయాలని సూచించారు. దక్షిణాది విద్యుత్ గ్రిడ్‌ను జాతీయ గ్రిడ్‌తో అనుసంధానించడంతోపాటు దక్షిణాది రాష్ట్రాల యూనివర్సిటీలు, స్కిల్లింగ్ సంస్థలతో ఉమ్మడి కన్సార్టియం ఏర్పాటు చేయాలని స్పష్టం చేసారు. విపత్తుల సమయంలో రాష్ట్రాలు పరస్పరం సహకరించుకునే మ్యూచువల్ ఎయిడ్ ఫోర్స్

..మిగతా 2లో



## రాహుల్ గాంధీకి హరీష్ రావు లేఖ
### రెవెన్యూ శాఖలో 30 శాతం దందా
### తెలంగాణలో 22ఎ దుర్వినియోగం
### అవినీతికి అండగా నిలిచిన మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయండి

**హైదరాబాద్ ఆగస్ట్ 20 (ప్రభాత ఉదయం)**

తెలంగాణలో 22ఎ నిషేధిత జాబితా భూముల సెక్షన్ దుర్వినియోగంపై రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ సహా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో ఊఓఆం అనుమతులున్న వేలాది ప్రైవేటు ఆస్తులను 22 ఎ జాబితాలో పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ శాఖలో 30 శాతం వసూళ్ల దందా సాగుతుంది. నిషేధిత జాబితా నుంచి ఆస్తులు తొలగించుకోవడానికి దళారులు 30 కమీషన్లు డిమాండ్ చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. 22ఎ పై తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలన్నారు. దీనిపై వెంటనే స్వతంత్ర విచారణకు రేవంత్ ప్రభుత్వం ఆదేశించాలి. బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదని లేఖలో పేర్కొన్నారు.

### నీట్ నిరసనలపై సుప్రీంకోర్టు
## కీలక నిర్ణయం
### పోలీసుల చర్యలపై ఐదుగురు సభ్యులతో విచారణ కమిటీ
### జంతర్‌మంతర్‌లో పోలీసుల చర్యలపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం
### ఐదుగురి సభ్యులతో విచారణ కమిటీ ఏర్పాటు చేసిన సుప్రీంకోర్టు-
### ఆందోళనకారులపై పోలీసుల చర్యలను విచారించనున్న కమిటీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 20 (ప్రభాత ఉదయం)**

నీట్ పేపర్ లీకేజీ వ్యవహారానికి వ్యతిరేకంగా చలో పార్లమెంట్ చేపట్టిన ఆందోళనకారులపై పోలీసులు బలప్రయోగం చేశారనే ఆరోపణలపై విచారణ జరిపేందుకు సుప్రీం కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం ఐదుగురు సభ్యులతో కూడిన అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయమాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనతో కూడిన

..మిగతా 2లో






### పిల్లలపై ఎలాంటి
## ఒత్తిడి పడకూడదు
### త్రిభాషా విధానంపై సుప్రీంకోర్టు
### సీబీఎస్ఈ విధానాన్ని ప్రవేశపెట్టడంలో తప్పు లేదన్న సుప్రీంకోర్టు
### అయితే దాన్ని అమలు తీరుపైనే ఆందోళనలని వ్యాఖ్యలు
### ఏ భాషనైనా నేర్చుకోవడం ఒక గొప్ప ఆస్తిగా పేర్కొన్న దేశ అత్యున్నత న్యాయస్థానం

**న్యూఢిల్లీ, ఆగస్టు 20 (ప్రభాత ఉదయం)**

సీబీఎస్ఈ త్రిభాషా విధానంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ విధానం వల్ల పిల్లలపై ఎలాంటి ఒత్తిడి పడకూడదని పేర్కొంది. 9వ తరగతి విద్యార్థులు మూడు భాషలను అభ్యసించడాన్ని తప్పనిసరి చేస్తూ సీబీఎస్ఈ తీసుకొచ్చిన విధానం వల్ల తలెత్తే సమస్యలకు పరిష్కారం కనుగొనాల్సిన

..మిగతా 8లో

### 22ఏ సమస్యపై
## ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం
### కాల్ సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదు పరిష్కారమే లక్ష్యం
### ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదు
### అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశం

**హైదరాబాద్, ఆగస్టు 20 (ప్రభాత ఉదయం)**




22ఏ నిషేధిత భూముల అంశంలో ప్రజలకు పూర్తి భరోసా కల్పించే దిశగా రెవెన్యూ శాఖ చర్యలను మరింత వేగవంతం చేసిందని కాల్ సెంటర్‌కు వచ్చే ప్రతి దరఖాస్తును కేవలం ఒక ఫిర్యాదుగా కాకుండా ఒక బాధ్యతగా తీసుకోవాలని, సమస్య పరిష్కారమయ్యే వరకు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి గారు స్పష్టం చేశారు. నిజమైన హక్కుదారులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తుదారుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. 22ఏ ఫిర్యాదులకు సంబంధించి ఏర్పాటు చేసిన కాల్ సెంటర్‌కు

..మిగతా 2లో



### తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో
## భారీగా ఆస్తులు గుర్తించిన ఏసీబీ

2లో..

# నీట్ నిరసనలపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం


మొదటి పేజీ తరువాయి...

ధర్మాసనం ఈ మేరకు నిర్ణయించింది. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్ సుభాశ్ రెడ్డి ఈ కమిటీకి నేతృత్వం వహించనున్నారు. ఆయనతో పాటు పంజాబ్-హరియాణా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఆర్‌కే ఝా, దిల్లీ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ శలిందర్ కౌర్, సీబీఐ మాజీ డైరెక్టర్ ఆర్‌కే శుక్లా, మేఘాలయ మాజీ డీజీపీ ఎల్‌ఆర్ బిష్ణోయ్ కమిటీ సభ్యులుగా ఉన్నారు.

**ఆందోళనకారులపై పోలీసుల చర్యలను విచారించనున్న కమిటీ**

ఈ కమిటీ ప్రధానంగా రెండు కోణాల్లో సమగ్ర విచారణ చేపట్టనుంది. మొదటగా పోలీసుల చర్యలపై వచ్చిన ఆరోపణలు, నిరసనకారులపై పెల్లెట్ గన్స్, ఎలక్ట్రిక్ లాఠీలు, టియర్ గ్యాస్ ప్రయోగం, లాఠీఛార్జి వంటి తీవ్రమైన చర్యలపై విచారణ జరపనుంది. మహిళా నిరసనకారులపై హింస, పోలీసుల నిఘా వ్యవహారాలు, అల్లర్లను నియంత్రించే క్రమంలో అవసరానికి మించి భద్రతా బలగాలు వ్యవహరించాయా అన్న కోణంలో విచారణ చేయనుంది. మరోవైపు ఆందోళనకారుల వల్ల విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందిపై జరిగిన దాడులు, హింసాత్మక ఘటనలు, నిరసనల పేరుతో జరిగిన ప్రభుత్వ, ప్రజా ఆస్తుల ధ్వంసంపైనా ఉన్నతస్థాయి కమిటీ విచారణ జరపనుంది.

"ఈ అత్యున్నత స్థాయి విచారణ కమిటీని (న్యూజుజ) ఏర్పాటు చేసేటప్పుడు సభ్యుల వ్యక్తిగత నైపుణ్యం, అనుభవం,




కమిటీలోని వైవిధ్యం వంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకున్నాం. న్యూజుజ చేసే సిఫార్సులు ఈ న్యాయస్థానానికి ఎంతో విలువైన సహాయాన్ని అందిస్తాయి. తగిన పరిశీలన అవసరమైన అన్ని అంశాలపై కమిటీ సమగ్ర అంచనాను చేపట్టగలదని మాకు నమ్మకం ఉంది. అదేవిధంగా పోలీసు అధికారులు, భద్రతా సిబ్బంది వల్ల నిరసనకారులకు తీవ్రమైన హాని, గాయాలు కలిగినట్లు వచ్చిన ఆరోపణలపై కూడా న్యూజుజ అంచనా వేయవచ్చు. అలాగే, అటువంటి అకృత్యాలకు దారితీసిన పరిస్థితులు, అందుకు బాధ్యులైన వ్యక్తులు, బలాన్ని ప్రయోగించేటప్పుడు ఏవైనా చట్టాలు, నిబంధనలు లేదా ప్రమాణాలు ఉల్లంఘించారా? వంటి అంశాలను కూడా విచారించవచ్చు" అని ధర్మాసనం పేర్కొంది. న్యూజుజ చేపట్టే విచారణ ఒక్కసారి మాత్రమే చేసే ప్రక్రియగా పరిమితం కాకూడదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ అంశాలపై నిరంతర, క్రమబద్ధమైన సమీక్షను చేపట్టాలని, అలాగే తమకు మధ్యంతర నివేదికలను ఎప్పటికప్పుడు సమర్పించాలని కమిటీని ఆదేశించింది.

నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఆరోపణలపై అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, పరీక్షా విధానంలో విస్తృత సంస్కరణలు కోరుతూ కాక్రోచ్ జనతా పార్టీ (జజ్రీ) ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే జూలై 20న దిల్లీలో జజ్రీ ఆధ్వర్యంలో పార్లమెంటు వైపు జరిగిన ర్యాలీలో నిరసనకారులు- భద్రతా సిబ్బంది మధ్య ఘర్షణలు జరిగాయి. పార్లమెంటు వైపు వెళ్లడానికి ప్రయత్నించిన గుంపులను చెదరగొట్టడానికి భద్రతా సిబ్బంది లాఠీలు, బాష్పవాయువు షెల్స్‌ను ఉపయోగించారు. ఆ తర్వాత నిరసనకారులను పోలీసు సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నట్లుగా ఉన్న అనేక వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆందోళనల్లో మితిమీరిన బలప్రయోగం జరిగిందనే ఆరోపణలకు దారితీసింది. ఈ క్రమంలోనే దీనిపై పిటిషన్ దాఖలు చేయగా సుప్రీం విచారణ చేపట్టి తాజాగా అత్యున్నత స్థాయి విచారణ కమిటీని నియమించింది.

# తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో భారీగా ఆస్తులు గుర్తించిన ఏసీబీ

**హైదరాబాద్, ఆగస్టు 20 (ప్రభాత ఉదయం)**

హైదరాబాద్‌లో మరో అవినీతి అధికారిపై ఏసీబీ అధికారులు కొరడా ఝుళిపించారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణలపై తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి నివాసాలు, కార్యాలయాలకు సంబంధించిన పలు ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. మొత్తం 15 ప్రాంతాల్లో జరిపిన ఈ తనిఖీల్లో కీలక పత్రాలు, ఆస్తులకు సంబంధించిన వివరాలను అధికారులు సేకరించారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణలతో అధికారి శ్రీనివాస్ రెడ్డిపై ఏసీబీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. భారీగా అక్రమాస్తుల గుర్తింపు : ఎమ్మార్వో శ్రీనివాస్‌రెడ్డికి సంబంధించి ఏసీబీ నిర్వహించిన తనిఖీల్లో అధికారులు భారీ మొత్తంలో ఆస్తులు గుర్తించారు. వీటితో పాటు కిలోకు పైగా బంగారం శ్రీనివాసరెడ్డి 7 బ్యాంకు ఖాతాల్లో రూ.8 లక్షలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. 8 ప్లాట్లు, యాచారంలో 10 ఎకరాల భూమితో పాటు హస్తినాపురంలో మూడంతస్తుల భవనం ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. శ్రీనివాసరెడ్డి ఇంట్లో రూ.4 లక్షలు, 3 కార్లు, 3 ద్విచక్రవాహనాలు గుర్తించారు. ఓ బారులో కుమారుడి పేరిట రూ.86 లక్షలు పెట్టుబడి కూడా పెట్టినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. శ్రీనివాసరెడ్డి ఆస్తుల విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.100 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. శంషాబాద్ తహసీల్దార్‌గా : ప్రస్తుతం ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రెడ్డి గతంలో మహేశ్వరం, బాలాపూర్, శంషాబాద్ తహసీల్దార్‌గా పనిచేశారు. ఈ క్రమంలో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు ఇవాళ ఏకకాలంలో 15 చోట్ల సోదాలు చేపట్టారు. హైదరాబాద్‌తో పాటు శ్రీనివాస్ రెడ్డికి సంబంధించిన పలు ప్రాంతాల్లో అధికారులు తనిఖీలు కొనసాగించారు. ప్రస్తుతం ఎమ్మార్వో శ్రీనివాసరెడ్డిని కోర్టు ముందు హాజరుపరిచి తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు ఏసీబీ డీఎస్పీ వివరించారు.ఆస్తుల వివరాలు, పత్రాలు బయటపడే అవకాశం : ఎల్బీనగర్ నియోజకవర్గం లోని హస్తినాపురం డివిజన్ పరిధి సంతోషిమాత కాలనీలో ఉన్న శ్రీనివాస్ రెడ్డి నివాసంలోనూ ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. ఏసీబీ డీఎస్పీ ఆనంద్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. శ్రీనివాస్ రెడ్డి ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణలపై కేసు నమోదు చేసిన ఏసీబీ ఆయనకు సంబంధించిన ఇళ్లు, ఇతర ప్రాంతాల్లో ఆస్తుల పత్రాలు, బ్యాంకు లావాదేవీలు, నగదు, విలువైన వస్తువులకు సంబంధించిన వివరాలను పరిశీలించారు. ఈ మేరకు శ్రీనివాస్ రెడ్డికి సంబంధించి ఒకేసారి 15 ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ఇప్పటివరకు చిక్కిన వారెందరో : అధికారాన్ని అడ్డం పెట్టుకుని అక్రమంగా సంపాదించిన ప్రభుత్వ ఉద్యోగుల గుండెల్లో ఏడాది కాలంగా అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) గుబులు పుట్టిస్తోంది. ఈ జాబితాలోనే డీఎస్పీ భీంరెడ్డి, టీజీ రెడ్‌కో డివిజనల్ ఇంజనీర్ ముత్యం వెంకటరమణ, ఆర్‌అండ్‌బీ ఈఎన్సీ మోహన్ నాయక్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ సుంకరి నరహరి రావు, హెచ్‌ఎండీఏ చీఫ్ ఇంజనీర్ బాచు రవీందర్, హైదరాబాద్ జలమండలి జనరల్ మేనేజర్ సగ్గం అనంత లక్ష్మి కుమార్ వంటి అధికారులు వందల కోట్ల అవినీతికి పాల్పడి ఏసీబీకి చిక్కారు. వీరి దగ్గర తవ్వే కొద్ది వందల కోట్లు బయటపడ్డాయి. ఈ క్రమంలో ఈ దాడులు జరుగుతూనే ఉన్నాయి.

# పిల్లలపై ఎలాంటి ఒత్తిడి పడకూడదు

మొదటి పేజీ తరువాయి...

అవసరాన్ని ప్రస్తావించింది. త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టడంలో తప్పు లేదని, అయితే దానిని అమలు చేస్తున్న తీరుపైనే పిటిషనర్లు ఆందోళన వ్యక్తం చేశారని తెలిపింది. ఈ మేరకు సీజేఐ జస్టిస్ సూర్య కాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ వి. మోహనాలతో కూడిన సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది.

"త్రిభాషా విధానంపై విద్యార్థులకు ఉన్న సమస్యలలో కొన్నింటిని పునఃపరిశీలించాలి. ఎప్పటికైనా త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టాల్సిందేనన్న విషయంలో ఎలాంటి సందేహం లేదు. అందులో తప్పు కూడా ఏమీ లేదు. కానీ త్రిభాషా విధానం అమలులో ఎదురవుతున్న ఆటంకాలు, సమస్యలకు పరిష్కారం కనుక్కోవడంపై దృష్టి సారించాలి. అందుబాటులో ఉన్న భాషా ఎంపికలకు సంబంధించి తగిన మానవ వనరుల వ్యవస్థను ఎలా నిర్మించాలనేది పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశాలలో ఒకటి. ఒకవేళ ఆరో తరగతిని త్రిభాషా విధానానికి ప్రారంభ దశగా ఎంచుకున్నట్లయితే ఈ ఏడాది ఆరో క్లాస్ విద్యార్థులకు కొంత వెసులుబాటు కల్పించాలి. వచ్చే ఏడాది నుంచి త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టాలి. అంతేకాకుండా ఈ విధానాన్ని అసలు 6వ తరగతి నుంచి ప్రారంభించాలా? లేక ప్రాథమిక స్థాయిలోనే 3 లేదా 4వ తరగతి నుంచే అమలు చేయాలా? అనే విషయాన్ని కూడా పునరాలోచించాలి." అని కేంద్రం తరఫున వాదిస్తున్న అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటికు ధర్మాసనం తెలిపింది.

త్రిభాషా విధానం అమలు సముచితంగా జరగాలి : సుప్రీంకోర్టు

ఇంగ్లీష్‌ను మాతృభాషగా పరిగణించాలా? విదేశీ భాషగా పరిగణించాలా? అనేది కూడా ఒక ఆందోళనకరమైన అంశమని సుప్రీంకోర్టు ధర్మాసనం అభిప్రాయపడింది. భారత ప్రభుత్వం తరఫున, సీబీఎస్ఈతో పాటు ఇతర విద్యా బోర్డులలో ఏం జరుగుతుందో కూడా



మీరు (కేంద్రం తరఫున వాదిస్తున్న ఐశ్వర్య భాటినుద్దేశించి) గమనించాలని కోరింది. సీబీఎస్ఈ త్రిభాషా విధానం అమలు సముచితంగా జరిగేలా చూసుకోవాలని సూచించింది. ఈ విషయంలో పిల్లలపై ఎలాంటి ఒత్తిడి పడాలని తాము కోరుకోవడం లేదన్నారు.

జులై 1 నుంచి 9వ తరగతి విద్యార్థులు రెండు భారతీయ భాషలతో సహా మొత్తం మూడు భాషలను తప్పనిసరిగా అభ్యసించాలన్న సీబీఎస్ఈ విధానాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై అత్యున్నత న్యాయస్థానం గురువారం విచారణ చేపట్టింది. ఈ విచారణ ప్రారంభంలో కొంతమంది పిటిషనర్ల తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది ఆనంద్ గ్రోవర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశం మూడు భాషలకు సంబంధించినదని, తమ ఆందోళన ప్రధానంగా ఆరో తరగతి విద్యార్థుల గురించేనని ధర్మాసనానికి తెలిపారు. 6- 8వ తరగతుల వరకు పాఠ్యప్రణాళికను రూపొందించే అధికారం లేదా పరిధి సీబీఎస్ఈకి లేదని, ఆ బాధ్యత ఎన్‌సీఈఆర్‌టీకి ఉంటుందని పేర్కొన్నారు. త్రిభాష బోధన కోసం అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉండాలని గ్రోవర్ అన్నారు.

**'అన్ని భాషలను గౌరవించాలి'**

"సీబీఎస్ఈ ఏదైనా భాషను ప్రవేశపెడుతున్నట్లయితే ఉపాధ్యాయుల కోసం కూడా ప్రణాళిక కలిగి ఉండాలి. అది వారి బాధ్యతే. పాఠశాలలు తప్పులు చేస్తే వాటిని నిలదీస్తాం. సీబీఎస్ఈ 23 భాషల ఎంపిక అవకాశాలను కల్పించింది. ప్రాంతీయ భాషల పట్ల మనకు ఎలాంటి న్యూనతా భావం ఉండకూడదు. ఇతర భాషల మాదిరిగానే మనం ఈ భాషలన్నింటినీ గౌరవించాలి. త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టినప్పుడు కొన్ని సందేహాలు కలగడం సహజం. త్రిభాషా విధానం అమలులో ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు సిఫార్సులు చేయడానికి, పరిష్కారాలను కనుగొనడానికి మేమే స్వయంగా ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తాం. లేదంటే ప్రభుత్వాన్ని ఒక కమిటీని ఏర్పాటు చేయమని కోరుతాం." అని సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది.

**భాష అనేది ఒక సంస్కృతికి వాహకం : అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య**

ఈ వ్యాఖ్యలకు కేంద్రం తరఫున వాదిస్తున్న అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి బదులిచ్చారు. తాము విద్యార్థులకు సాధ్యమైనంత మద్దతు ఇవ్వాలనుకుంటున్నామని తెలిపారు. ఈ విషయంలో వేలాది మంది నిపుణులను సంప్రదించినట్లు పేర్కొన్నారు. "దేశంలోని విద్యా బోర్డులలో సీబీఎస్ ఒకటి. మొత్తం 7.5 లక్షల పాఠశాలల్లో సుమారు 33,000 స్కూల్స్ దీని పరిధిలో ఉన్నాయి. దేశంలోని పాఠశాలల్లో సుమారు 4.45 శాతం సీబీఎస్ఈ పాఠశాలలే. వీటిలో 99.19 శాతం పాఠశాలలు ఇప్పటికే రెండు స్థానిక భాషల విధానాన్ని పాటిస్తున్నాయి. భాష అనేది ఒక సంస్కృతికి వాహకం." అని ఐశ్వర్య పేర్కొన్నారు.

అయితే ఐశ్వర్య భాటి 'స్థానిక' అనే పదం వాడడంపై తనకు వ్యక్తిగతంగా తీవ్ర అభ్యంతరం ఉందని న్యాయమూర్తి జస్టిస్ బాగ్చీ పేర్కొన్నారు. ఈ పదంలో వలసవాద ఛాయలు ఉన్నాయని, అందుకు బదులుగా దేశీయ అనే పదాన్ని వాడాలని సూచించారు. విధాన రూపకర్తలు తాము ఉపయోగించిన పదాల పట్ల స్పృహతో ఉండాలని అభిప్రాయపడ్డారు.




వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన కార్యాలయం

## ట్రెజరీల ద్వారా వేతనాల చెల్లింపు మూడు నెలలకు మాత్రమే అనడంతో ధర్నాను విరమించుకున్న ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం నేతలు

**బుద్వేల్, ఆగస్టు 20 (ప్రభాత ఉదయం)**

వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, శాస్త్రవేత్తలకు ట్రెజరీ ద్వారా జీతాల చెల్లింపు మూడు నెలల వరకే ఉంటుందని, వర్శిటీలో పనిచేస్తున్న వారు ఒకటి కంటే ఎక్కువ చోట్ల జీతాలు పొందుతున్న డుప్లికేట్ ఖాతాలు, ఉద్యోగుల ప్రక్షాళన చేసే ప్రక్రియ లో బాగంగానే ఈ చర్య తీసుకున్నట్లు విశ్వవిద్యాలయం అధికారులు తెలపడంతో గురువారం చేయ తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని వాయిదా వేశారు. ఈ విషయాన్ని ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నేతలు డాక్టర్ సల్లా సౌజన్య, డాక్టర్ జె కమలాకర్, ఎస్ జయరాం, సులోచన, జి పరమేశ్, ఎం రాజు, రంధర్ లు తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉద్యోగుల జీతాలను ప్రభుత్వం ట్రెజరీ ద్వారా చెల్లించనున్న అంశంపై గత కొన్ని రోజులుగా ఉద్యోగులలో ఆందోళన నెలకొన్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన కేంద్రాలు, అన్ని యూనిట్లలోని టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో గురువారం ధర్నా కార్యక్రమానికి పిలుపునిచ్చారు. అధికారులు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులతో చర్చలు జరిపి వివరణ ఇవ్వడంతో ధర్నా విరమించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు, శాస్త్రవేత్తలు,ఉద్యోగులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

## అమిత్ షా అధ్యక్షతన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం

మొదటి పేజీ తరువాయి...

ఏర్పాటు ప్రతిపాదించిన చేసారు. తిరుపతి నుంచి కాశీ, అయోధ్య, చార్‌ధామ్ వరకు ఉమ్మడి ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్ ఏర్పాటు చేయాలని కోరిన ముఖ్యమంత్రి దేశ జీడీపీలో దక్షిణాది రాష్ట్రాల వాటా సుమారు 31 శాతం ఉందన్నారు. 2047 నాటికి దక్షిణాది ఆర్థిక వ్యవస్థ 10 ట్రిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని వెల్లడించారు. వికసిత్ భారత్ నిర్మాణంలో దక్షిణాది కీలక ఆర్థిక శక్తిగా ఎదగాలనీ ప్రసంగంలో పేర్కొన్న సీఎం, విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10 సంస్థలు 12 ఏళ్లుగా ఇంకా విభజనకు నోచుకోలేదనీ వెల్లడించారు. కావేరి నదుల అనుసంధానంతో 500 టీఎంసీలకు పైగా నీటిని మళ్లించే ప్రతిపాదన చేసిన సీఎం, గోదావరి, కావేరి అనుసంధానంతో తమిళనాడు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వ్యాఖ్యానించారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు కలిసి నదీ జలాలపై సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు. గంగా, కావేరి నదుల అనుసంధానానికి దీర్ఘకాలిక జాతీయ ప్రణాళిక అవసరం అన్న చంద్రబాబు, నదుల అనుసంధానంపై కాలపరిమితితో కూడిన డీపీఆర్‌లు, అనుమతులు ఇవ్వాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగాన్ని కొనియాడిన దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు దక్షిణాది రాష్ట్రాల సమగ్రాభివృద్ధి గురించి ఎంతో విజన్ తో మాట్లాడారని పేర్కొన్నారు. విశాల దృక్పథంతో అన్ని రాష్ట్రాల అభివృద్ధి గురించి మాట్లాడారని ప్రశంసించిన కర్ణాటక సీఎం డీకే శివకుమార్.

## 22ఏ సమస్యపై ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం

మొదటి పేజీ తరువాయి...

వస్తున్న కాల్స్, వాటి పరిష్కారం, ఏయే సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి, వచ్చిన కాల్స్‌కు ఎలాంటి సమాచారం అందిస్తున్నారు తదితర అంశాలపై బుధవారం అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి గారు సమీక్షించారు. నాలుగు జిల్లాల్లో 22ఏ అంశంపై ప్రస్తుత పరిస్థితి, దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు సుమారు 400 కాల్స్ వచ్చినట్లు ఈ సందర్భంగా అధికారులు మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాల్ సెంటర్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును నమోదు చేసి వదిలేయకుండా, దరఖాస్తుదారుడి పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు సంబంధిత తహసీల్దార్, ఆర్డీవో, సబ్‌రిజిస్ట్రార్ తదితర అధికారులకు పంపించాలని ఆదేశించారు. ఆ సమస్య పరిష్కారమయ్యే వరకు దాని పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఞాల్ సెంటర్ నుంచి ఆన్‌లైన్‌లో ఫిర్యాదు స్వీకరించిన అధికారులు తక్షణమే స్పందించాలని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదుపై నిజానిజాలను నిర్ధారించి, దరఖాస్తుదారు పేర్కొన్న సమస్య వాస్తవమా? భూమి 22ఏ జాబితాలోకి ఎందుకు వచ్చింది? దరఖాస్తుదారుడికి అర్హత ఉందా? అనే అంశాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. పరిశీలన అనంతరం స్పష్టమైన కారణాలతో నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యను చెప్పిన తర్వాత పరిష్కారం కోసం మళ్లీ మళ్లీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఇప్పటికే సబ్‌రిజిస్ట్రార్లు, తహసీల్దార్లు, ఆర్డీవోలు, కలెక్టర్ల స్థాయిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులతో పాటు, గడచిన రెండు మూడు రోజుల్లో కొత్తగా వచ్చిన దరఖాస్తులను కూడా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ఇకపై కొత్తగా వచ్చే దరఖాస్తులు పెండింగ్‌లో పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. 2ఏ సమస్య పరిష్కారాన్ని ప్రత్యేక టాస్క్‌గా తీసుకుని అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేయాలని మంత్రి ఆదేశించారు. రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రెవెన్యూ కార్యాలయానికి వచ్చిన వ్యక్తి తన సమస్య పరిష్కారమవుతుందనే నమ్మకంతో బయటకు వెళ్లాలి. వచ్చిన దరఖాస్తును మరో కార్యాలయానికి పంపించి చేతులు దులుపుకోకండి. చివరి వరకు పర్యవేక్షించండి. మీ పనితీరుతో ప్రజల అభిమానాన్ని చూరగొనండి' అని అధికారులకు సూచించారు. అధికారులు సొంత నిర్ణయాలతో ప్రజలకు ఇబ్బంది కలిగించకూడదని, ప్రభుత్వ ఆలోచనలు, విధానాలకు అనుగుణంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

# ప్రతి ఒక్కరి ఓటు ఓటరు జాబితాలో ఉండేటట్లు చూడాలి

**బీ ఆర్ ఎస్ నేత పి కార్తీక్ రెడ్డి**

**బుద్వేల్, ఆగస్టు 20 (ప్రభాత ఉదయం)**

ప్రతి బస్తీలో నివాసం ఉండే ఒక్క ఓటరు ఓటు కూడా రద్దవకుండ బీఎల్ఎ లు, బీఆర్ఎస్ నాయకులు పనిచేయాలని బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పి కార్తీక్ రెడ్డి సూచించారు. గురువారం శ్రీనగర్ కాలనీలోని ఆయన నివాసంలో రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు, బీఎల్ఎ లు సమావేశమైనారు. వారినుద్దేశించి పి కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ, రాజేంద్రనగర్ నియోజకవర్గం లో జరిగిన ఓటరు జాబితా నమోదు ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమంపై ఒక కన్నేసి ఉంచాలన్నారు. మ్యాపింగ్ కానీ ఓటర్లు, చిన్న చిన్న పొరపాట్ల వల్ల నోటీసులు అందుకునే ఓటర్లకు అండంగా ఉండి వారి చేత కావాల్సిన ధృవ పత్రాలను ఇప్పించి వారి ఓటు జాబితా లో ఉండే విదంగా చూడాలన్నారు. అందుకోసం ప్రతి నాయకుడు, బీఎల్ఎ లుగా ఉన్న వారు కష్టపడి పనిచేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఎవరు పనిచేస్తున్నారో.. ఎవరు చేయడం లేదో తమకు తెలుస్తుందని, చురుకుగా పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి, వివిధ డివిజన్ల అధ్యక్షులు ఎస్ వెంకటేశ్, చెట్టిగారి నరేందర్ రావు, పోరెడ్డి ధర్మారెడ్డి, నాయకులు శీలం తిరుపతి రెడ్డి, వీర్లపల్లి నవీన్ కుమార్, ఎర్రోళ్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



శ్రీ నగర్ కాలనీ లోని తన నివాసంలో బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల నాయకులతో మాట్లాడుతున్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బీ ఆర్ ఎస్ ఇంచార్జీ పి కార్తీక్ రెడ్డి



కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, బీ ఎల్ ఏ లు

# మధ్యలో ఆపేసిన రోడ్డు పనులను ఎప్పుడు ప్రారంభిస్తారో..... అంటు కాలనీ వాసుల ఆవేధన

**బుద్వేల్, ఆగస్టు 20 (ప్రభాత ఉదయం)**



బుద్వేల్ సాయి కృష్ణ కాలనీ లో మధ్యలో ఆపేసిన రోడ్డు పనులను చూపుతున్న కాలనీ సంక్షేమ సంఘం నాయకులు

నెల రోజుల క్రితం ప్రారంభించిన బుద్వేల్ సాయి క్రిష్ణ కాలనీ సీసీ రోడ్డు పనులు మధ్యలోనే ఆపి వేసి కాంట్రాక్టర్ వెళ్లిపోవడంతో కాలనీకి చెందిన నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రాంరెడ్డిలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పనులు ఆగిపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. గురువారం వారు కాలనీ లో ఆగిపోయిన రోడ్డు పనులను చూపెట్టారు. రూ.1.24 కోట్ల తో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులు పొందిన కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. ఈ విషయమై రాజేంద్రనగర్ ఇంజనీరింగ్ విభాగం ఈఈ, ఇంచార్జి ఎస్ఈ గా ఉన్న నరేందర్ గౌడ్ ను కలసి విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని వాపోతున్నారు. రోడ్డు వ్యర్థాలు తమ వీధులకు అడ్డంగా వేయడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. అధికారులు స్పందించి సాయి క్రిష్ణ కాలనీలో రోడ్డు పనులు త్వరగా ప్రారం భమయ్యేటట్లు చూడాలన్నారు. అదే సమయంలో రోడ్డు పనులు నాణ్యతగా వేసేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు.




మిలాద్ ఉన్ నబీ ర్యాలీ ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్. సమావేశంలో పాల్గొన్న అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ ఎ సీతయ్య


# మిలాద్ ఉన్ నబీ ర్యాలీ ని శాంతియుత వాతావరణంలో నిర్వహించాలి: ఏసీపీ తుల శ్రీనివాస్

**బుద్వేల్, ఆగస్టు 20 (ప్రభాత ఉదయం) :**

ఈ నెల 26న సులేమాన్ నగర్ హబీబియా మసీదు నుంచి కిషన్ బాగ్ వరకు నిర్వహించనున్న మిలాద్ ఉన్ నబీ ర్యాలీ ని శాంతియుత వాతావరణంలో ముస్లీం సోదురులు నిర్వహించుకోవాలని రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్ కోరారు. ర్యాలీ ని ప్రశాంతమైన వాతావరణంలో ఎవరికి ఇబ్బందులు కలుగకుండ జరుపుకోవాలని కోరుతు గురువారం సులేమాన్ నగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ తుల శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు. ర్యాలీలో పెద్ద పెద్ద శబ్దాలనిచ్చే సైలెన్సర్లను పెట్టి వాహనాలను నడపవద్దన్నారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ ఇన్ స్పెక్టర్ ఎ సీతయ్య, ఎస్ఐ శ్రీనివాస్, మజ్లిస్ నాయకులు నవాజుద్దీన్, మిలాద్ ఉన్ నబీ కమిటీ సభ్యులు మహ్మద్ తాహేర్ తదితరులు పాల్గొన్నారు.







కిస్మత్పూర్ లో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న ప్రణవానంద ప్రభూ

# భక్తి వృక్ష సత్సంగంలో హెచ్ జి ప్రణవానంద ప్రభు ప్రవచనం

**బండ్లగూడ, ఆగస్టు 20(ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ లోఎస్ ఎన్క్లేవ్ లో భక్తి వృక్ష సత్సంగం లో హెచ్ జి ప్రణవానంద ప్రభు చే శ్రీ లక్ష్మి నరసింహ స్వామి అభిషేకం,ఆరాధన కార్యక్రమం నిర్వహించారు.



మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

# రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ నివాసంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి

**బుద్వేల్, ఆగస్టు 20 (ప్రభాత ఉదయం)**

భారత దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లడానికి అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన గొప్ప నాయకుడు మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అని రాజేం ద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్ అన్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మైలార్దేవుపల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు నత్తి ధనుంజయ అధ్యక్షతన గురువారం మైలార్దేవుపల్లి లోని ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్ నివాసంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ ఆశయాలను ప్రతి పౌరుడు, కాంగ్రెస్ నాయకులు ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉం దన్నారు. కార్యక్రమంలో నాయకులు టి ప్రేంగౌడ్, ఎ మాధవ రెడ్డి, పి సుధాకర్ గౌడ్, సరికొండ వెంకటేశ్, అడికె అర్జున్, బి గట్టయ్య, యేసు, శరణమ్మ, భూదేవి తదితరులు పాల్గొన్నారు.

# హైదర్‌గూడలో శిథిలావస్థలో ఉన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

**చేవెళ్ల పార్లమెంట్ బి జె పి కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి**

**రాజేంద్రనగర్,ఆగస్టు20(ప్రభాత ఉదయం)**

బాపూఘాట్ సమీపంలోని వంతెన నుంచి హైదర్‌గూడ శ్మశానవాటిక వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి కోరారు.ట్రాఫిక్ ఏసీపీ ధనలక్ష్మి,టోలిచౌకి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు,రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కిరణ్,మున్సిపల్ ఏఈ రోహిత్,రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సాబాద విజయకుమార్,కైలా రవీందర్ రెడ్డి,రుకేష్ కుమార్,సాయినాథ్,వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజు తదితరులతో కలిసి ఆయన గురువారం రహదారి పరిస్థితులను పరిశీలించారు.బాపూఘాట్ వంతెన నుంచి హైదర్‌గూడ శ్మశానవాటిక వరకు రహదారిపై వర్షపు నీరు నిలిచిపోకుండా అవసరమైన ప్రాంతాల్లో పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన అనంతరం సీసీ రోడ్డు పనులను ఆలస్యం చేయకుండా ప్రారంభించాలని సూచించారు.రోడ్డు నిర్మాణ పనుల సమయంలో వాహనదారులు,స్థానిక ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలని ట్రాఫిక్ అధికారులను కోరారు.వర్షం కురిసిన ప్రతిసారి రోడ్డుపై నీరు నిలిచిపోవడంతో ప్రజలు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని నారగూడెం మల్లారెడ్డి కోరారు.







# త్వరలో పబ్లిక్ డొమైన్‌లోకి మూసి డీపీఆర్

**భూములు కోల్పోతున్న వారికి అన్ని విధాలా న్యాయం:**

**ఎంఆర్‌డీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ నరసింహారెడ్డి భరోసా**

**రాజేంద్రనగర్,ఆగస్టు20(ప్రభాత ఉదయం)**

మూసి ప్రక్షాళన,గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదికను త్వరలో ప్రజల పరిశీలనకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు మూసి రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఈ.వి.నరసింహారెడ్డి తెలిపారు.మూసి అభివృద్ధి,సుందరీకరణ కోసం భూములు కోల్పోతున్న వారికి ప్రభుత్వం అన్ని విధాలా న్యాయం చేస్తుందని భరోసా ఇచ్చారు.మూసి రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ మొదటి దశ గాంధీ సరోవర్ ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న ఉప్పరపల్లి,హైదర్‌గూడ రైతులు,బాధితుల తరఫున కొందరు ప్రతినిధులు ఎంఆర్‌డీసీఎల్ కార్యాలయంలో నరసింహారెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు.ప్రస్తుత బహిరంగ మార్కెట్ ధరలను అనుసరించి తమకు తగిన పరిహారం అందించాలని వారు కోరారు.ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ మూసి రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు చారిత్రాత్మకమైనదని,హైదరాబాద్ అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు.ప్రాజెక్టు అభివృద్ధికి రైతులు,స్థానిక ప్రజలు ప్రభుత్వంతో సహకరించాలని కోరారు.ఈ ప్రాజెక్టుతో మూసి నది రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని తెలిపారు.చట్టాన్ని అనుసరించి భూములు కోల్పోతున్న రైతులు,వ్యక్తులకు ఆమోదయోగ్యమైన పరిహారం అందించనున్నట్లు భరోసా ఇచ్చారు.ఎవరికి అన్యాయం జరగకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.మూసి నది అభివృద్ధికి సంబంధించిన సమగ్ర ప్రణాళిక,డీపీఆర్ సిద్ధమైందని,దానిని త్వరలో పబ్లిక్ డొమైన్‌తో పాటు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు నరసింహారెడ్డి వెల్లడించారు.

# పాలిటెక్నిక్ విద్యను నిర్వీర్యం చేసే జీఓ 97ను రద్దు చేయాలి..

**విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు: ఎం.లక్ష్మీనివాస్**

**రాజేంద్రనగర్,ఆగస్టు20(ప్రభాత ఉదయం)**



పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను బలహీనపరిచే విధంగా ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.లక్ష్మీనివాస్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...పదో తరగతి అనంతరం పాలిటెక్నిక్ కోర్సులు పూర్తి చేసి సాంకేతిక నైపుణ్యాలు సాధిస్తున్న వేలాది మంది విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు.కీలకమైన సాంకేతిక విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే విధానాలు విద్యార్థుల భవిష్యత్తుకు తీవ్ర నష్టం కలిగిస్తాయని అన్నారు.జీఓ నంబర్ 97 ద్వారా పాలిటెక్నిక్ విద్యార్థుల విద్య,ఉపాధి అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఈ నిర్ణయంపై వెంటనే పునరాలోచించి విద్యార్థులు,తల్లిదండ్రులు,సాంకేతిక విద్యారంగ నిపుణుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.పాలిటెక్నిక్ విద్యను బలోపేతం చేయాల్సిన సమయంలో దానిని బలహీనపరిచే నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా పాలిటెక్నిక్ కోర్సులను మరింత అభివృద్ధి చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.పాలిటెక్నిక్ విద్యను కాపాడటం అంటే వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడటమేనని,ప్రభుత్వం వెంటనే జీఓ నంబర్ 97ను రద్దు చేసి విద్యార్థుల ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు.విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడితే టీఎస్ఎస్ఓ తరఫున ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఎం.లక్ష్మీ నివాస్ హెచ్చరించారు.



అత్తాపూర్ లో రాజీవ్ గాంధీ జయం తి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి నటించిన నాయకులు

# అత్తాపూర్‌లో ఘనంగా మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి

**రాజీవ్ గాంధీ చిత్రపటానికి పుష్పాంజలు ఘటించిన కాంగ్రెస్ నాయకులు**


**రాజేంద్రనగర్, ఆగస్టు20(ప్రభాత ఉదయం)**

భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప నాయకుడని సీనియర్ నాయకులు కొండకళ్ళ ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి అత్తాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు మంగళారం గోవర్ధన్ రెడ్డి జరిగిన కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొండకల్ల నాగేందర్ రెడ్డి, బీ-బ్లాక్ అధ్యక్షులు -- ఖలీద, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎం. శ్రీనివాస్ గౌడ్, ఎం. భాస్కర్ గౌడ్, కృష్ణమూర్తి, ఎం. రవీందర్ గౌడ్,హరీష్ కుమార్, గురూ భాయ్,రమేష్,రాములు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే అభివృద్ధి పనుల వేగం పెంచండి. ఎంపీ డీకే అరుణ

**కొవిడ్ సమయంలో తొలగించిన రైల్ స్టాప్స్.. పునరుద్ధరించాలి.**

**ఎంపీ డీకే అరుణ విజ్ఞప్తి మేరకు మలక్ పేట్ (హైదరాబాద్) రైల్వే స్టేషన్ లో హైదరాబాద్ డెక్కన్ (నాంపల్లి - కర్నూల్ ) హంద్రీ ఎక్స్ప్రెస్ (17027/17028) రైలు ఆపేందుకు అంగీకరించిన రైల్వే. ఎంపీ డీకే అరుణ**



**సికింద్రాబాద్ ,ఆగస్టు 20 (ప్రభాత ఉదయం) :**

సికింద్రాబాద్ రైల్ నిలయంలో తెలంగాణ పార్లమెంట్ సభ్యులతో రైల్వే ఉన్నతాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీ డీకే అరుణ మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలోని రైల్వే అభివృద్ధి పనుల పురోగతి పై ఒక్కొక్కటిగా అడిగి తీసుకున్నారు. గత సమావేశంలో ఇచ్చిన ప్రపోజల్ లలో ఎన్ని మంజూరు అయ్యాయి, మిగిలిన ప్రపోజల్ ఏ స్టేజ్ లో ఉన్నాయని, వాటిని త్వరిత గతిన ముందుకు తీసుకువెళ్లేందుకు అధికారులు వేగవంతం కృషి చేయాలని అన్నారు. ఇప్పటివరకు సెంట్రల్ రైల్వే బోర్డుకు పంపిన ప్రతిపాదనలు ఏ స్టేజ్ లో ఉన్నాయని ఎంపీ డీకే అరుణ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అమృత భారత్ స్టేషన్ షాద్ నగర్,జడ్చర్ల, మహబూబ్ నగర్,గద్వాల జోగులాంబ స్టేషన్ లలో వందే భారత్ అమృత్ స్టేషన్ పథకంలో భాగంగా అభివృద్ధి పనులు,మౌలిక సదుపాయాల కల్పన పనులు సాగుతున్నాయి.జోగులాంబ గద్వాల స్టేషన్ లో పనులు పూర్తయ్యాయి. ప్రారంభానికి సిద్ధంగా ఉంది. వందే భారత్ అమృత్ స్టేషన్ పథకంలో భాగంగా షాద్ నగర్ - జడ్చర్ల స్టేషన్ లు మార్చి 2027, మహబూబ్ నగర్ రైల్వే స్టేషన్ జూన్ 2027 నాటికి,గద్వాల రైల్వే స్టేషన్ ఏప్రిల్ 2027 నాటికి పూర్తి చేస్తామని సమీక్షలో వెల్లడించారు. మహబూబ్ నగర్ పట్టణంలో టిడీగుట్ట ఆర్ ఓ బి మంజూరు జరిగింది, త్వరలో భూసేకరణ పూర్తయిన వెంటనే, టెండర్లు పిలుస్తామని అధికారులు తెలిపారు. వీరన్న పేట,బోయపల్లి, తిమ్మసాని పల్లి ఆర్ ఓ బి లు, మోతి నగర్ (లిమిటెడ్ హైట్ సబ్ వే) ఫిజబులిటి రిపోర్ట్ వచ్చింది మంజూరు దశలో ఉన్నాయి. మంజూరు అయిన వెంటనే ఆ పనులు మొదలు పెట్టడం జరిగిందన్నారు. దేవరకద్రలో ఎల్ హెచ్ ఎస్ మంజూరు అయ్యింది ఈ ఏడాది సెప్టెంబర్ లో టెండర్స్ ఆహ్వానిస్తామని తెలిపారు.వనపర్తి స్టేషన్ రోడ్ లో ఆర్ వో బి మంజూరు అయ్యిందన్నారు.గతంలోఆర్ ఓ బి, ఆర్ యు బి లకు కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40శాతం నిధులు ఇచ్చేది. దీంతో రాష్ట్రప్రభుత్వాలు వాటా నిధులు మంజూరు చేయక ఆలస్యం అవుతుందని,ప్రస్తుతం పూర్తిగా కేంద్రం వంద శాతం నిధులు అందజేస్తుంది. శ్రీరామ్ నగర్ లో కూడ ఆర్ఓబి ప్రపోజల్ పంపడం జరిగిందన్నారు. దానికి కూడ మంజూరు కూడ వచ్చిందని తెలిపారు .మరికల్ - ఇబ్రహీంపట్నం రోడ్డు అండర్ బ్రిడ్జి లో వాటర్ లాగింగ్ పాయింట్ లో నీరు నిలవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. దాని పై చర్యలు తీసుకున్నారు. మహబూబ్ నగర్ టౌన్ లో రెండవ లైన్ (ట్రాక్) కు మూడు ఏరియాలలో భూ సేకరణ జరిగింది. అక్కడి నివాసితులు ఇండ్లకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఆలస్యం చేయకుండా భూ సేకరణ పూర్తి చేయాలని కోరడం జరిగిందన్నారు. గద్వాలలో రెండవ లైన్ పనులు కూడా మంజూరు చేయించడం జరిగింది. ఆ పనులు త్వరలో ప్రారంభమవుతాయని అధికారులు వెల్లడించారు. కొవిడ్ సమయం నుంచి వనపర్తి,మక్తల్ లోని కృష్ణా, గద్వాల లో రైల్స్ స్టాప్స్ తీసివేశారు. ప్రజల విజ్ఞప్తుల మేరకు వాటిని పునరుద్ధరించాలని కోరడం జరిగింది. వాటిని పరిశీలిస్తామని తెలిపారు. సికింద్రాబాద్ - రాయచూరు వెళ్ళే రైలు టైమింగ్ మార్చాలని కోరడం జరిగింది. టైమింగ్ మార్పులలో ఇబ్బందులు ఉన్నాయని కొత్త రైలు కోసం ప్రతిపాదనలు పంపుతున్నామని అధికారులు తెలిపారు. కృష్ణా - వికారాబాద్ లైన్ కు డి పి ఆర్ పూర్తయిందని తెలిపారు. వాటి పనులను త్వరగా ప్రారంభించాలని కోరాను.గద్వాల - డోర్నకల్ కొత్త లైన్ ఇూ= పూర్తి అయ్యిందన్నారు. గద్వాల - మాచర్ల లైన్ ఏళ్లతరబడి పెండింగ్ లో ఉంది దానిని పరిశీలించాలని కోరామ న్నారు.జడ్చర్ల - మిర్యాలగూడ, వికారాబాద్ - తాండూరు కొత్త లైన్ కోసం పరిశీలించాలని అధికారులను కోరడం జరిగిందన్నారు.



## చెరువులను తలపిస్తున్న గద్వాల రోడ్లు

## మున్సిపాలిటీకి కనువిప్పు అయేదెప్పుడో...!

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 20(ప్రభాత ఉదయం)**

గద్వాల పట్టణంలోని ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లు వర్షపు నీటితో నిండిపోయి చెరువులను తలపిస్తున్నాయి. ఏళ్ల తరబడి రోడ్ల మరమ్మతులు చేపట్టకపోవడం, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో కొద్దిపాటి వర్షానికే రోడ్లపై భారీగా నీరు నిలిచిపోతోంది. దీంతో వాహనదారులు, బాటసారులు రాకపోకలు సాగించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బుధవారం సాయంత్రం కురిసినచిన్నపాటి వర్షానికే రోడ్లపై వర్షపు నీరు చేరి చెరువులను తలిపిస్తోంది. ఇక భారీ వర్షాలు కురిస్తే గద్వాల రోడ్ల పరిస్థితి ఏమిటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రోడ్లపై నీరు నిలిచిపోవడానికి కారణమైన డ్రైనేజీ సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత గద్వాల మున్సిపాలిటీపై ఉందని కాని మున్సిపల్ అధికారులు పాలకులు అవేమి పట్టన్నట్లు వ్యవహరిస్తున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ అధికారులు చెప్పేది ఒకటి... చేసేది మరొక్కటి అన్నట్లు వ్యవహరిస్తున్నారు.ప్రజలు, స్థానిక వ్యాపారులు నిత్యం ఎదుర్కొంటున్న ఇబ్బందులపై మున్సిపల్ అధికారులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది.క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి, యుద్ధప్రాతిపదికన రోడ్లకు తాత్కాలిక గుంతల పూడ్చివేత పనులు చేపట్టాలని మరియు డ్రైనేజీ పూడికతీత పనులను పూర్తి చేయాలని గద్వాల పట్టణ ప్రజలు మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులను డిమాండ్ చేస్తున్నారు.

## జూరాల డ్యాంపై ఘోర రోడ్డు ప్రమాదం

**ఇద్దరు మృతి, మరొక్కరికి గాయాలు**

**గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు 20(ప్రభాత ఉదయం)**



ధరూర్ మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు డ్యాంపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స పొందుతూ ఇద్దరు యువకులు గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. ధరూర్ ఎస్ఐ నందీకర్ తెలిపిన వివరాల ప్రకారం... బాలనగర్ మండలం మండలం బాలనగర్ కు చెందిన గణేష్(23) , మల్లేపల్లి చెందిన శివకుమార్(24) , పెద్దాయపల్లికి చెందిన శ్రీకాంత్ ముగ్గురు కలిసి బుధవారం జూరాల ప్రాజెక్టు సందర్శనకు వచ్చారు. ఒకే బైక్ పై ముగ్గురు జూరాల పరిసర ప్రాంతాలను చూసి బుధవారం రాత్రి జూరాల డ్యాం రోడ్డు మీదుగా గద్వాల వైపు బయలుదేరారు. వేగంగా వస్తున్న బైక్ డ్యాం రోడ్డుపై ఉన్న స్పీడ్ బ్రేకర్లు కనిపించకపోవడంతో బైక్ స్పీడ్ బ్రేకర్ మీద నుంచి గాలిలోకి ఎగిరిపడింది. ఈమేరకు 25మీటర్ల మేర బైక్ వాళ్లను ఈడ్చుకుంటూ వెళ్లింది( జూరాల విద్యుత్ ఉత్పత్తి పాయింట్) . ఈ ఘటనలో..బాలనగర్ కు చెందిన గణేష్(23) ,శివకుమార్(24) తీవ్రంగా గాయపడారు. పెద్దాయపల్లికి చెందిన శ్రీకాంత్ గాయాలయ్యాయి. జూరాల ప్రాజెక్టు రోడ్డుపై ఉన్న స్పీడ్ బ్రేకర్ ఎత్తుగా ఉండటంతో పాటు, రాత్రి వేళ కావడం వల్ల బైక్ నడుపుతున్న వ్యక్తి దానిని గమనించలేదు. దాంతో బైక్ అదుపుతప్పి తీవ్ర వేగంతో కిందపడిపోయింది. గమనించిన స్థానికులు గాయపడిన వారిని గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం గణేష్ , శివకుమార్ లను మహబూబ్నగర్ జిల్లా ఆసుపత్రి తరలించగా, శ్రీకాంత్ హైదరబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మహబూబ్ నగర్ లో చికిత్స పొందుతున్న గణేష్ , శివకుమార్ లు గురువారం మృతి చెందారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నందీకర్ తెలిపారు. ప్రమాదానికి స్పీడ్ బ్రేకర్లే కారణమై ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు.

**ప్రాణాలు తీసిన స్పీడ్ బ్రేకర్**

బుధవారం రాత్రి జూరాల డ్యాం రోడ్డు పై జరిగిన రోడ్డు ప్రమాదం స్పీడ్ బ్రేకర్లే కారణమంటూ ఆరోపణలు వస్తున్నాయి. జూరాల ప్రాజెక్టు వంతెనపై ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లు వాహనదారులు గుర్తించేందుకు వీలుగా ప్రత్యేక రంగులు కానీ, రేడియం స్టిక్కర్లు కానీ ఏర్పాటు చేయకపోవడంతో దగ్గరకు వచ్చేదాకా ఇక్కడ స్పీడ్బ్రేకర్లు ఉన్న విషయం తెలియడం లేదు. దీంతో వేగంగా వచ్చే వాహనాలు హఠాత్తుగా వేగం తగ్గిస్తుండగా, వెనుకవచ్చే వాహనాలు వేగాన్ని నియంత్రించలేక అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నాయి. దీంతో పలువురు ప్రాణాలను కోల్పోతున్నారు. అధికారులు వెంటనే స్పందించి స్పీడ్ బ్రేకర్లను తొలగించి చిన్నగా నియంత్రికలను ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

# ఘనంగా జిన్నారం మాజీ జడ్పీటీసి కొలన్ బాల్ రెడ్డి జన్మదిన వేడుకలు






**అభిమానుల కోలాహలం... సందడిగా మారిన బొల్లారం..**

**పలు సేవాకార్యక్రమాలు.. అన్నదానం ఏర్పాట్లు..**

**పటాన్ చెరు, ఆగస్టు 20 (ప్రభాత ఉదయం) :**

జిన్నారం మాజీ జడ్పీటిసి కొలన్ బాల్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం బొల్లారంలో ఘనంగా నిర్వహించారు. బొల్లారం డివిజన్ పరిధిలోని మాజీ కౌన్సిలర్లు, అభిమానులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని పలు కాలనీలో అభిమానులు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. అనాధలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేసారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ముఖ్యంగా వైయస్సార్ కాలనీకి చెందిన బట్టేపాటి వీరారెడ్డి ఆధ్వర్యంలో కొలన్ బాల్ రెడ్డి జన్మదిన వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేసి శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆయన అభిమానులు మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న కొలన్ బాల్ రెడ్డి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఆయన ఆధ్వర్యంలో ప్రజా సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఆయా కార్యక్రమాల్లో ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆధునిక సాంకేతిక విప్లవానికి ఆద్యుడు రాజీవ్ గాంధీ

**దేశం కోసం ప్రాణాలర్పించిన ఘనత ఆ మహనీయుడి సొంతం: నీలం మధు ముదిరాజ్**

**చిట్కుల్ లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు..**

**పటాన్ చెరు, ఆగస్టు 20 (ప్రభాత ఉదయం) :**

ఆధునిక సాంకేతిక విప్లవానికి ఆద్యుడు, టెలికాం రంగంలో సరికొత్త సంస్కరణలు తెచ్చి భారత దేశాన్ని టెక్నాలజీలో పరుగులు పెట్టించిన మహా ఘనత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి దక్కుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు.మంగళవారం రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని చిట్కుల్ లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ భారతదేశంలో డిజిటల్ విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీ అని అన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీకి పెద్దపీట వేస్తూ పలు సంస్కరణలు తీసుకొని వచ్చి సాంకేతిక విప్లవాన్ని అభివృద్ధి దిశగా నడిపించారని కొనియాడారు. సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి కోసం విమానయానం టెలి కమ్యూనికేషన్ కంప్యూటర్ల ఉత్పత్తులపై పన్నులు తగ్గించి ఆ రంగాన్ని ప్రోత్సహించాడని తెలిపారు. ఆ మహనీయుడు ప్రవేశపెట్టిన ఆ సంస్కరణలతోనే ప్రస్తుతం దేశం టెక్నాలజీలో ముందుకు దూసుకుపోతుందని వివరించారు. దేశాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపించే ప్రయత్నంలో దేశం కోసం ప్రాణాలర్పించిన ఘనత ఆ మహనీయుడి సొంతమన్నారు. భారత దేశ అభివృద్ధికి ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలు చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. ఆ మహానుభావుడిని ఆదర్శంగా తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణని ప్రపంచంలో అభివృద్ధి లో మేటిగా నిలిపేందుకు కృషి చేస్తున్నాడన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సంగన్నగారి గోపాల్, దస్తగిరి, మన్నే రాఘవేంద్ర, నారాయణదాసు, సంపత్, నాయకులు అశోక్, శ్రీనివాస్, వీరేష్, అనిల్, రాజ్ కుమార్, కాంగ్రెస్ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత:

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**


**రూ.47.50 లక్షలతో పాఠశాల ప్రహరీ గోడ, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన**

**ఖాజిపల్లిలో రూ.13 లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభం**

**కెమ్ టెక్ పరిశ్రమ యాజమాన్యానికి కృతజ్ఞతలు**

**పటాన్ చెరు ఆగస్టు 20 (ప్రభాత ఉదయం)**

విద్యా మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజల భద్రతకు పెద్దపీట వేస్తున్నట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని మంత్రికుంట, చెట్లపోతారం ప్రాంతాల్లో రూ. 47.50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పాఠశాల ప్రహరీ గోడ, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు గురువారం ఉదయం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు విద్యా ప్రమాణాల పెంపునకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ఖాజిపల్లి గ్రామంలో రూ. 13 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల నిఘా వ్యవస్థను ఎమ్మెల్యే ప్రారంభించారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా ప్రజల భద్రత మరింత మెరుగుపడటంతో పాటు నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధి పనులు, సీసీ కెమెరాల ఏర్పాటుకు అవసరమైన నిధులను కేటాయించిన కెమ్ టెక్ పరిశ్రమ యాజమాన్యానికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పరిశ్రమలు తమ సామాజిక బాధ్యతలో భాగంగా స్థానిక ప్రాంతాల అభివృద్ధికి సహకరించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వంతో పాటు పరిశ్రమల సహకారంతో ప్రజలకు మరింత మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో గడ్డపోతారం మున్సిపల్ చైర్మన్ సుష్మ గణేష్, వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింహ, ప్రకాష్ చారి, సురేందర్ గౌడ్, వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండేలా పనిచేయాలి: డాక్టర్ డికె. స్నిగ్ధ రెడ్డి

**గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు20(ప్రభాత ఉదయం)**

ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండేలా పార్టీ శ్రేణులు పనిచేయాలని బిజెపి యువ నాయకురాలు డాక్టర్ డికె. స్నిగ్ధ రెడ్డి అన్నారు. గురువారం గద్వాల పట్టణంలోని డికె.బంగ్లా లో జిల్లా బీజేపీ అధ్యక్షులు రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన గద్వాల అసెంబ్లీ స్థాయి ఎస్ ఐ ఆర్ ఫేస్ -2 కార్యశాలలి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యువ నాయకురాలు డాక్టర్ డికె. స్నిగ్ధ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. ఎస్ ఐ ఆర్ ను సీరియస్ గా తీసుకొని ఫేస్ -2 లో ముసయిదా ఓటర్ జాబితా పరీక్షించి, మన అందరి ఓట్లు ఉన్నాయో లేదో చూసుకొని, లేని యెడల ఫారం -6 జత చేసి, చనిపోయిన, బోగస్ ఓట్లయితే ఫారం -7 ద్వారా తీయించాలని అన్నారు.తప్పులు ఉంటే ఫారం -8 ద్వారా సరిచేసుకోవాలని, నోటీసులు వస్తే బదులు ఇచ్చి ఓటు నిలపెట్టు కోవాలని బి ఎల్ ఏ 2 లకు దిశా నిర్దేశం చేశారు. ఎస్ ఐ ఆర్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టీ, బోగస్ ఓట్లను తొలగించేలా ప్రతి కార్యకర్త బాధ్యత తీసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి లు రవి కుమార్ ఎక్బోటే, శ్యామ్ రావ్,ఎం ఎల్ సి ఎలక్షన్ కో ఆర్డినేటర్ మహేష్,జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సమత గౌడ్,మాజీ జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు మీర్జాపురం వెంకటేశ్వర రెడ్డి,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ , కౌన్సిలర్లు శాలన్న, చంద్ర శేఖర్, మాజీ కౌన్సిలర్ త్యాగరాజు,తదితరులు ఉన్నారు..

# విద్యుత్ సమస్యలు నేరుగా పరిష్కరించడం కోసం ప్రజాపాట

### రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ ఇ శ్రీరామ్మోహన్

**రాజేంద్రనగర్, 20(ప్రభాత ఈ)**

విద్యుత్ సమస్యలను ప్రజల నుండి క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు టీజీఎస్పీడీసీఎల్ యాజమాన్యం ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ ఈ శ్రీరామ్మోహన్ అన్నారు. గురువారం ప్రజాబట కార్యక్రమంలో భాగంగా ఎస్ఈ శ్రీ రామ్ మోహన్ , డీఈ రత్నాకర్ రావు, ఏ డి ఈశ్వర్ ప్రసాద్ లతో కలిసి రాజేంద్రనగర్ సర్కిల్లోని గగన్పహాడ్ సెక్షన్లో ఉన్న శ్రీ రామ్ నగర్ ప్రజలతో కలిసి స్థానికంగా ఉన్న విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అలాగే ట్రాన్స్ఫార్మర్ నిర్వహణ, డీటీఆర్ల వద్ద శిథిలాల తొలగింపు,లైన్లపై పెరిగిన తీగల తొలగింపు పనులు కూడ చేపట్టబడ్డాయి. సీఎండీ జితేష్ పటేల్ ఆదేశాల మేరకు ప్రతి వారం మంగళవారం, గురువారం టీజీఎస్పీడీసీఎల్ అన్ని ఆపరేషన్ విభాగాలలో ప్రజాబట కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ హర్షవర్ధన్, ఎస్ ఎల్ ఐ,లైన్ ఇన్స్పెక్టర్ అజీమ్, తదితరులు పాల్గొన్నారు.




ప్రజా బాట కార్యక్రమంలో పర్యటిస్తున్న ఎస్ ఇ శ్రీరామ్మోహన్, డి రత్నాకర్ రావు లు




ప్రజలను విద్యుత్ సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎస్సీ శ్రీరామ మోహన్

# జీవో-97 రద్దు చేయాలని పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళన

**గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు20(ప్రభాత ఉదయం)**

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'శక్తి' స్కీమ్, జీవో-97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గద్వాల మండలం గోనుపాడు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు భారీ ఆందోళన చేపట్టారు. గురువారం బీఆర్ఎస్వీ నాయకులు కుర్వ పల్లయ్య ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాల నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వచ్చి కలక్టరేట్ ముందు ఉన్న రోడ్డుపై బైఠాయించి విద్యార్థులు నిరసన చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. "శక్తి డౌన్.. డౌన్", "జీవో-97 రద్దు చేయాలి", "పాలిటెక్నిక్ విద్యను కాపాడాలి" అంటూ ఆందోళనకారులు పెద్ద ఎత్తున నినాదాలతో ఆ ప్రాంతాన్ని మార్మోగించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ..పాలిటెక్నిక్ విద్యను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ (వైఐఎస్ యూ) లో విలీనం చేయడం వల్ల విద్యార్థుల మూడేళ్ల విద్యా వ్యవస్థ దెబ్బతింటుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వల్ల భవిష్యత్తులో వేలాది మంది విద్యార్థుల ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొన్నారు.శక్తి శాఖ ఏర్పాటుచేసి అందులో ఐటిఐ, పాలిటెక్నిక్ డిపార్ట్మెంట్లను విలీనం చేయడంతో తమకు ఎలాంటి ఉపయోగం లేదని విద్యార్థులు అన్నారు. కొత్త స్కీం పేరుతో ప్రభుత్వ సాంకేతిక విద్యను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తోందని విద్యార్థులు మండిపడ్డారు. పాలిటెక్నిక్ కళాశాలలను యథావిధిగా కొనసాగిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని శక్తి స్కీం, జీవో నెం 97ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గద్వాల సిఐ టి.శ్రీను ఆధ్వర్యంలో గద్వాల టౌన్ ఎస్ఐ కల్యాణ్ కుమార్, గద్వాల రూరల్ ఎస్ఐ శ్రీకాంత్, మల్దకల్ ఎస్ఐ శ్రీహరి,ట్రాపిక్ ఎస్ఐ బాలచంద్రుడు బందోబస్తు ఏర్పటు చేశారు




# అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన సి డి పి ఓ ఆకాశ దీప్తి

**గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు20(ప్రభాత ఉదయం)**



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని బిజ్వారం, మేకల సంపల్లి, దాసరపల్లి అంగన్వాడీ కేంద్రాలను సి డి పి ఓ ఆకాశ దీప్తి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల గ్రోత్ వివరాలు, రిజిస్టర్లు, ఫుడ్ ఎంట్రీ డేటా తదితర అంశాలను పరిశీలించారు. కేంద్రాల్లో పిల్లలకు అందిస్తున్న ఆహారం, రికార్డుల నిర్వహణపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రతి అంగన్వాడీ టీచర్ మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, రిజిస్టర్లను ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా నమోదు చేయాలని ఆమె సూచించారు.

# విధ్యార్థి నేస్తం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ జోగుళాంబ గద్వాల జిల్లా కన్వీనర్‌గా అద్దంకి వెంకట్ రత్నం నియామకం

**గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు20(ప్రభాత ఉదయం)**



విధ్యార్థి నేస్తం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ జోగుళాంబ గద్వాల జిల్లా జిల్లా కన్వీనర్‌గా అద్దంకి వెంకట్ రత్నం ను నియమిస్తూ ఆ సంస్థ అడ్వైజర్ ,కన్వీనర్ డా. పి. మురళీ మనోహర్ ఒక ప్రకటనను విడుదల చేశారు.జిల్లా కన్వీనర్ గా నియమితులైన వెంకట రత్నంను ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.విద్యార్థి నేస్తం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అనేది భారత ప్రభుత్వ గుర్తింపు పొందిన ఛారిటబుల్ ట్రస్ట్ అని " విక్షిత్ భారత్ కోసం యువతకు సాధికారత" అనే లక్ష్యంతో పనిచేస్తోందన్నారు. వికసిత్ భారత్ 2047 నిర్మాణంలో భాగస్వాములై, యువతను సాధికారత వైపు నడిపించడమే ఈ సంస్థ ప్రధాన ఉద్దేశం అని ఆయన అన్నారు. జిల్లాలో వి నెట్ సంస్థాగత బలోపేతంతో పాటు, విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ వికాసం, యువత సాధికారత కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో తన వంతుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ తెలిపారు.



# తవ్వారు... వదిలేశారు

### తెరిచిన గోతులతో వాహనదారులు బెంబేలు

**గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు20 (ప్రభాత ఉదయం)**

గద్వాల మండలం శెట్టి ఆత్మకూరు గ్రామ శివారులో డ్యాంరోడ్డు పక్కన మిషన్ భగీరథ త్రాగు నీటి పైప్‌లైన్ మరమ్మతుల కోసం ప్రధాన రహదారి పక్కన తవ్విన గుంతలు ప్రమాదకరంగా మారాయి. తొవ్విన గుంతలను అలాగే ఉంచడం వల్ల వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుంతల వద్ద అధికారులు ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం వల్ల రాత్రి వేళల్లో ప్రయాణించే వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని,. చీకటిగా ఉండే సమయంలో ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలు ఈ గోతిలో పడిపోయే ప్రమాదం ఉందని ప్రజలు, వాహనదారులు వాపోయారు. వర్షం పడితే గుంత నిండి లోతు తెలియక ప్రయాణికులు ప్రమాదానికి గురయ్యే అవకాశముందని, అధికారులు గుంతలను మూసివేసే విధంగా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.



# జలమండలి టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీజీఓ అధికారులు

**హైదరాబాద్, ఆగస్టు 7 (ప్రభాత ఉదయం)**

జలమండలి టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్ జన్మదినం సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ శాఖ ప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ శాఖ అధ్యక్షుడు ఎం.బి. కృష్ణ యాదవ్, శాఖ సెక్రటరీ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో గురువారం జలమండలి ప్రధాన కార్యాలయంలోని డైరెక్టర్ టెక్నికల్ చాంబర్‌లో శుభాకాంక్షల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సుదర్శన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీజీఓ ఆఫీస్ బేరర్స్ చంద్రజ్యోతి, టి.వి. సరస్వతి, అసోసియేషన్ ప్రతినిధులు, జలమండలి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గం లో నేటి నుంచి 1,96,570 మందికి నోటీసులు

### వారిలో మ్యాపింగ్ చేయని వారు 99,396

### పేర్లు, చిరునామాలు తప్పున్న వారు 96,676

**బుద్వేల్ , ఆగస్టు 20 (ప్రభాత ఉదయం) :**




సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో మ్యాపింగ్ చేసుకోని వారు, పేర్లు తప్పులున్న 1,96,570 మందికి ఈ నెల 21 నుంచి నోటీసులు అందచేయనున్నట్లు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఓటరు జాబితా నమోదు ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమంలో వివిధ కారణాల వల్ల ఓట్లు పోను 3,88,278 మంది ఓటర్లు మాత్రమే మిగిలారన్నారు. వారిలో మ్యాపింగ్ చేసుకోని వారు 99,396 మంది, పేర్లు, చిరునామా తప్పుకున్న వారు 96,676 మంది తో కలపి 1,96, 570 మందికి నోటీసులు అందచేస్తామన్నారు. బీ ఎల్ ఓ లు ఇంటింటికి వచ్చి నోటీసులు ఇవ్వడం జరుగుతుందని, దానికి ఓటర్లు తగిన ధృవ పత్రాలు ఇచ్చి ఓటు ను పదిల పరచు కోవాలన్నారు. ఓటర్లు నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు




సే నో డ్రగ్స్ అంటు ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు

# విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**బుద్వేల్, ఆగస్టు 20 (ప్రభాత ఉదయం)**

విద్యార్థులు మాథక ద్రవ్యాల కు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవరుచుకోవాలని రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సి నరేందర్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో గురువారం మాదక ద్రవ్యాల దుర్వినియోగం – నేరాలు అనే అంశంపై యాంటీ డ్రగ్ కమిటీ, ఎన్ఎస్ఎస్ బృందం, నార్కొటిక్ కంట్రోల్ బ్యూరో లతో కలసి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులనుద్దేశించి డాక్టర్ సి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, చెడు స్నేహితులను దూరం పెట్టడం మం చిదన్నారు. విద్యార్థులు చదువు, క్రీడల పట్ల దృష్టి పెట్టాలన్నారు. నార్కొటిక్ కంట్రోల్ బ్యూరో ఇన్స్ పెక్టర్ పవన్ బి కో లేహ్, టి అనిల్ కుమార్ లు మాట్లాడుతూ, ఎల్ఎస్ఏ, మెతాంఫేటమైన్, కోడైన్, ఎండిఎంఎ, వంటి సింథటిక్ డ్రగ్స్ శారీరక, మానసిక ఆరోగ్యం, విద్య, కుటుంబం, సమాజానికి హాని కలిగిం చేవిగా ఉంటాయన్నారు. వాటిని సేవిస్తే ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం కఠిన శిక్షలు విధించడం జరుగుతుం దన్నారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. ఎవరైన మాదక ద్రవ్యాలు వినియోగించినట్లు తెలిస్తే 1933 కి సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. నషా ముక్త్ భారత్ అభియాన్, సే నో డ్రగ్స్ పై ప్రచారం నిర్వహించి విద్యార్థులచే మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయి ంచారు. సమావేశంలో బోధన, బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# సుష్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతం

### క్రమశిక్షణ లేఖను ఉపసంహరించుకోవాలన్న కొండా సురేఖ

**హైదరాబాద్,ఆగస్ట్20 (ప్రభాత ఉదయం)**

తన కుమార్తె సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ఆమె వ్యక్తిగతమని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. ఆ వ్యాఖ్యలతో తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. గురువారం టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి ఆమె లేఖ రాశారు. ఈ సందర్భంగా తన కుమార్తె చేసిన వ్యాఖ్యలపై ఆ లేఖలో మంత్రి కొండా సురేఖ వివరణ ఇచ్చారు. తన కుమార్తె అయినంత మాత్రాన.. ఆమె వ్యక్తిగత అభిప్రాయాలకు మరొకరు రాజకీయంగా బాధ్యత వహించాలనడం సముచితం కాదని స్పష్టం చేశారు. సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిగా చేయడం సహజ న్యాయ స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై, పార్టీ క్రమశిక్షణా నియమావళిపై తనకు సంపూర్ణ గౌరవం ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608